www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 20 జూన్ 2024
5
చిత్తూరు



మరింత నాణ్యతగా అన్నప్రసాదం

అధికారుల సమీక్షలో టీటీడీ ఈవో జె.శ్యామలరావు

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాదాలు అందించాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. టీటీడీ అన్నప్రసాద విభాగం కార్యకలాపాలను బుధవారం ఈవో సమీక్షించారు. టీటీడీలోని ప్రతి విభాగం పనితీరుపై తెలుసుకోవడంలో భాగంగా తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మంలతో కలిసి అన్నప్రసాద విభాగాన్ని సంబంధిత అధికారులతో కలసి ఈవో సుదీర్ఘంగా సమీక్షించారు. తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్ (ఎంటీవీఏసీ), వెక్యూసీలోని అక్షయ కిచెన్, పీఏసీ 2తో పాటు, ఉద్యోగుల క్యాంటీన్, పద్మావతి అతిథి గృహం సహా తిరుమలలో అన్నప్రసాదాలు తయారు చేసే ప్రదేశాలను ఆయన సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేసి, తాత్కాలికంగా నిలిపివేసిన పాంచజన్యం వంటశాలను త్వరగా ప్రారంభించేలా చూడాలని అన్నప్రసాదం, ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. తిరుమల తిరుపతి లతో కలిపి రోజుకు సగటున తిరుమలలో 1.92 లక్షల మంది అన్నప్రసాదం స్వీకరిస్తుండగా వీరిలో తిరుమలలో దాదాపు 1.75లక్షలు, తిరుపతిలో 17 వేలు, వారాంతాల్లో తిరుమలలో రమారమి 1.95లక్షలు, తిరుపతిలో 19 వేలతో కలిపి సుమారు 2.14లక్షల మందికి అన్నప్రసాదం స్వీకరిస్తున్నారు. ఒక రోజున అన్నప్రసాదం కోసం అవుతున్న ఖర్చు దాదాపు రూ.38 లక్షలుగా ఉంది. ఈ సందర్భంగా కూరగాయల దాతలు, ఒకరోజు విరాళం పథకం తదితర అంశాలపై కూడా ఈవో సమీక్షించారు. అనంతరం భక్తులకు అందజేస్తున్న మజ్జిగలో నాణ్యత పెంచాలని, వంట చేసే స్థలంలో ఆవరణను పరిశుభ్రంగా, పొడిగా ఉంచాలని అధికారులకు ఈఓ సూచించారు. ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. తిరుమల, తిరుపతిలలో పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని పెంచడం, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా దశాబ్దాల నాటి యంత్రాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయడం, అన్నప్రసాదం నాణ్యతను పెంచేందుకు ఫుడ్ కన్సల్టెంట్‌ను నియమించడం వంటి అంశాలకు సంబంధించి వీలైనంత త్వరగా అమలు చేసేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు రావాలని సంబంధిత అధికారులను ఈఓ ఆదేశించారు. డిప్యూటీ ఈఓ రాజేంద్ర, క్యాటరింగ్ స్పెషల్ ఆఫీసర్ జిఎల్ఎన్ శాస్త్రి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.


అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న టిటిడి ఈవో జె శ్యామలరావు


ఏనుగు దాడి మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న తహశీల్దారు శ్రీధర్

ప్రభుత్వ సాయం అందిస్తాం..

ఏనుగు దాడి మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన తహశీల్దారు

ప్రజాశక్తి - రామకుప్పం: ఏనుగు దాడిలో మృతి చెందిన పీఎం తండాకు చెందిన కన్నా నాయక్ కుటుంబానికి ప్రభుతవ సాయం అందించి ఆదుకుంటామని తహశీల్దారు శ్రీధర్ హామీ ఇచ్చారు. మండల పరిధిలోని పీఎం తండాకి చెందిన కన్నా నాయక్ ఇటీవల ఏనుగు దాడిలో మృతి చెందాడు. తహశీల్దార్ శ్రీధర్ బుధవారం తమ సిబ్బందితో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అటవీ ప్రాంతం నుంచి ఏనుగులు పంటల పైకి గ్రామాల్లోకి చొరబడకుండా ప్రభుత్వం కందకాలు, సోలార్ కంచె ఏర్పాటుకు చర్యలు చేపడుతుందన్నారు. అటవీ గ్రామాల ప్రజలు రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శివయ్య సేవాభాగ్యం ఎవరికో..?

ఈవో రేసులో సాగర్ బాబు, రామారావు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి:

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవోగా ఉన్న నాగేశ్వరరావు ఈనెల 30తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో రావడానికి పలువురు ఆసక్తి కనబరుస్తున్నట్లు సమాచారం. గతంలో ఈవోలుగా పనిచేసిన కెవి.సాగర్‌బాబు, రామారావు, ప్రస్తుతం నెల్లూరు జిల్లా రెవెన్యూ అధికారిగా ఉన్న లవన్న శ్రీకాళహస్తికి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అంతేగాకుండా రెవెన్యూ అధికారిగా ఉన్న సుబ్బారావు కూడా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన ఎక్కడ ఉంటున్నారో వివరాలు తెలియడం లేదు. లవన్న గతంలో శ్రీశైలం దేవస్థానం ఈవోగా పనిచేశారు. మొదట శ్రీకాళహస్తి ఎమ్మార్వో కార్యాలయంలో డీటీగా కూడా పని చేసిన అనుభవం ఉంది. అయితే స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మదిలో ఎవరున్నారో తెలియడం లేదు. ప్రస్తుతం విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ఈవోగా ఉన్న రామారావు మరో ఆరు నెలల్లో ఉద్యోగ విరమణ చేయమన్నారు. సాగర్ బాబు పరిపాలనపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఎవరైనా కొత్త వ్యక్తి వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయని దేవస్థానం అధికారులు అంటున్నారు. మరి శివయ్య సేవా భాగ్యం ఎవరికి కలుగుతుందో వేచి చూడాల్సిందే.


ఎంఈవో, తహశీల్దారు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించండి..

'నేను బడికి పోతా' కార్యక్రమంలో అధికారుల పిలుపు

ప్రజాశక్తి - రామకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పిల్లలకు మంచి విద్యాబోధన అంది స్తున్నారని , తల్లి దండ్రు లు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల ల్లోనే చేర్పించాలని ఎంఈవో నారాయణ, తహశీల్దారు శ్రీనాథ్ పేర్కొ న్నారు. బుధవారం 'నేను బడికి పోతా ' కార్యక్రమం పై ర్యాలీ చేపట్టారు. బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు వ్యవసాయం, కూలి పనులకు పంపించకుండా పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్తూరు డెస్క్: విద్య మార్పునకు సాధనం అని ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయం అన్నారు. బుధవారం నగరి మండల ప్రాథమి క పాఠశాల నెత్తం కండ్రిగ వైసీలో 'నేను బడికి పోతా' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాలు వయస్సున్న ప్రతి ఒక్కరూ బడిలో ఉండాలన్నారు. విద్య ఒక్కటే మార్పునకు సాధనం అన్నారు. ఈ సందర్భంగా దాత ఎం రమేష్ విద్యార్థులకు రూ.4 వేలు విలువజేసే విద్యా సామగ్రిని వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. మండలంలోని ఎం.కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటుచేసి 'నేను బడికి పోతా' కార్యక్రమం నిర్వహించారు.


నగరిలో

ఎన్‌సిసి విద్యార్థుల సేవలు అభినందనీయం

- అంకితభావం దేశానికి గొప్ప మద్దతు
- ఎస్‌పి మణికంఠ చందోలు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్:

ఎన్‌సిసి విద్యార్థుల సేవలు అభినందనీయమని వారి అంకిత భావం దేశానికి గొప్ప మద్దతు అని ఎస్‌పి మణికంఠ చందోలు ప్రశంసించారు. ఎన్‌సిసి 35వ బెటాలియన్ పది రోజుల ట్రైనింగ్ క్యాంప్ బుధవారం ముగిసింది. ట్రైనింగ్ క్యాంప్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్‌పీకి ఎన్‌సిసి 35 ఆంధ్రా బెటాలియన్ కర్నల్ వివేక్ మోనిస్ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్‌పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో దేశ వ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో ఎన్నో సందర్భాల్లో నేషనల్ కేడెట్ కార్ప్స్ (ఎన్ సి సి) విద్యార్థులు అందిస్తున్న సేవలు నిజంగా అభినంద నీయమ న్నారు. ఈ యువ జవాన్లు దేశభక్తితో, సమర్పణతో తమ బాధ్యతలను నిర్వర్తిస్తారని, ఎన్నికల సమయంలో వివిధ విధుల్లో పాల్గొనడం, శాంతి భద్రతను పరిరక్షించడం, ఓటర్లకు సహాయపడడం వంటి సేవలలో ఎన్‌సిసి విద్యార్థులు ముందుంటారని నిరూపించారు. వారి ఆత్మీయత, నిస్వార్థ సేవ మనందరికీ ఆదర్శం అని ఎస్‌పీ పేర్కొన్నారు. 2024 ఎన్నికల సమయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎన్‌సిసి విద్యార్థులకు ఎస్‌పీ సర్టిఫికెట్లు ప్రదానం చేసి ప్రశంసించారు. ఎన్నికల సమయంలో, ట్రైనింగ్ సమయంలో తమకు ఎంతగానో సహాయపడి కృషి చేసిన ఎస్‌పిని ఎన్‌సిసి అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కల్నల్ వివేక్ మోనిస్, మేజర్ లోకనాథన్, సబ్ మేజర్ చెత్రి, చిత్తూరు జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీ శ్రావణ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


ఎన్‌సిసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్‌పీ మణికంఠ చందోలు

పిచ్చి మొక్కలకు నిలయంగా తాగునీటి ట్యాంకు

- మరమ్మతులకు నోచుకోని పైప్‌లైన్
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని గండ్రాజు పల్లి పంచాయతీ నాయన చెరువు గ్రామంలో సంవత్సరం రోజులుగా తాగునీటి ట్యాంకును శుభ్రం చేయక పోవడమే కాక చుట్టు పక్కల పిచ్చి మొక్కలతో నిండిపోయి ఏపుగా పెరిగిపోతున్నా స్థానిక సర్పంచ్ కాని, ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ గ్రామంలో మొత్తం 90 కుటుంబాలు ఉన్నాయని గ్రామానికి అంతా ఒకే తాగునీటి ట్యాంకు వుందని, పైప్ లైన్ మరమ్మతులకు నోచుకోని నీరు లీకేజ్ అవుతోందన్నారు. పగటి పూట గ్రామస్తులు తమ పనులకు వెళ్లిపోయిన తర్వాత చిన్న పిల్లలు ఈ ట్యాంకు దగ్గర బురద నీటిలో ఆడుకోవడం, ఆ నీటిని తాగడం వంటివి చేస్తున్నారన్నారు. రాత్రి వేళలో విష పురుగులు ఇక్కడ సంచరిస్తున్నాయని ఈ సమస్యను గతంలో అనేక సార్లు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని తెలిపారు. కనీసం అధికారులు అయినా పట్టించు కుని ఈ తాగు నీటి ట్యాంకుకు మరమ్మతులుచేసి గ్రామానికి తాగు నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.


మరమ్మతులకు నోచుకోని వాటర్ ట్యాంకు

మామిడి రైతులకు న్యాయం చేయండి

- గిట్టుబాటు ధర కల్పించండి..
- కలెక్టర్‌కు చిత్తూరు ఎంపీ సూచన

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: పకృతి వైపరీత్యాలు, తదితర కారణాలతో ఈ ఏడాది మామిడి పంట దిగుబడి తగ్గిన నేపథ్యంలో మామిడి రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత తమపై ఉందని ఈ విషయాన్ని అధికారులు గుర్తించి, మామిడి రైతులకు గిట్టుబాటు ధరను కల్పించి న్యాయం చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కలెక్టర్ షన్మోహన్‌కు సూచించారు. 'మామిడి రైతుల గోడును పట్టించుకోని ప్రజా ప్రతినిధులు' అన్న వార్తా కథనంపై ఎంపీ స్పందించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది మామిడి పంట దిగుబడి తగ్గిందని గుర్తు చేసిన ఎంపీ దీనిపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై తోతాపురి రకం మామిడి కాయలకు టన్నుకు రూ.30వేలకు తగ్గకుండా మామిడి రైతులకు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిందని తెలిపారు. అయితే దీనిపై కలెక్టర్ ఎస్ షన్మోహన్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా చిత్తూరు జిల్లాలోని మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులకు ఆదేశాలిచ్చినా అవి ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. మామిడి రైతుల విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా బాధ్యతగా ఉన్నారని, ప్రజా ప్రతి నిధులుగా తాము కూడా జవాబు దారి తనంతో వ్యవహరిస్తున్న దృష్ట్యా అధికారులు తమ కర్తవ్యాన్ని చిత్త శుద్ధితో నిర్వర్తించి, అన్నదాతలకు అండగా నిలవాలని ఎంపీ సూచించారు. మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలన్నారు. ప్రభుత్వానికి సహకరించి, తోతాపురి రకం మామిడి కాయలకు టన్నుకు 30 వేల రూపాయలు చెల్లించాలని, కలెక్టర్ ఆదేశాలను పరిశ్రమల యజమానులు పాటించాలన్నారు. అదే సమయంలో జిల్లా అధికారులు మామిడి రైతులకు న్యాయం చేయడంలో ఎక్కడా రాజీ పడకుండా తమ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. మామిడి గుజ్జు పరిశ్రమ యజమానులు రైతు కష్టాలను దృష్టిలో ఉంచుకుని వారికి గిట్టుబాటు ధర కల్పించేందుకు సహకరించాలని చిత్తూరు ఎంపీ విజ్ఞప్తి చేశారు.


చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు

నెలరోజుల్లో లోటుపాట్లు సరిదిద్దాలి

- నాణ్యమైన వైద్యం అందించాలి
- అపోలో ప్రభుత్వ ఆస్పత్రి అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా బోధన ఆస్పత్రి వైద్యులు, అపోలో యజమాన్యం పనిచేయాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశించారు. నగర కమిషనర్ డాక్టరు జె అరుణ, అపోలో యూనిట్ ఇన్‌ఛార్జి నరేష్ కుమార్ రెడ్డితో కలిసి బుధవారం ఉదయం చిత్తూరు బోధన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే మొదట అత్యవసర విభాగాన్ని తనిఖీ చేసి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. అత్యవసర విభాగానికి వచ్చే వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే స్కానింగ్ విభాగం, ఓపి విభాగాలు, మెడికల్ స్టోర్, డయాలసిస్ యూనిట్, మహిళలు, పురుషుల మెడికల్ వార్డు, జనరల్ మెడిసిన్ వార్డులు, ఐసీయూ, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి విభాగం, చిన్నపిల్లల విభాగం, చిన్న పిల్లల విభాగం, ఐసీయూలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న సేవలపై వైద్యాధికారులను ఆరా తీశారు. చికిత్స కోసం వచ్చిన దొడ్డిపల్లి చంద్రమ్మతో మాట్లాడారు. వైద్య రికార్డులు పరిశీలించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం మెడికల్ స్టోర్‌ను తనిఖీ చేసి మందుల నిల్వ రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు సరిపడా మందులు వస్తున్నాయా? లేదా? అని ఆరా తీశారు. వ్యాధుల సీజన్లను దృష్టిలో పెట్టుకొని అవసరమైన మందులను ముందస్తుగా తెప్పించుకోవాలని సూచించారు. మందుల కొరత ఏమైనా ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. బ్లడ్ బ్యాంక్‌ను పరిశీలించారు. బ్లడ్ క్యాంపుల నిర్వహణకు అవసరమైన వాహనాన్ని సమకూర్చడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఐసీయూ, డయాలసిస్, జనరల్ పురుషుల, మహిళల మెడిసిన్ వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిని విచారించి, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఎక్కడ నుంచి వచ్చారు? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగారు. జనరల్ వార్డుల్లో ఫ్యాన్లు పని చేయకపోవడం, ఎక్కువ దుమ్ముతో నిండి ఉండడంపై సత్వరం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోగులకు అందు తున్న భోజనం నాణ్యతను తనిఖీ చేసి మరింత నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వార్డుల్లో గుర్తించిన అంశాలపై అపోలో యాజమాన్యం, వైద్యాధికారులకు తగిన సూచనలు ఇచ్చారు.

నెల రోజుల్లో మార్పు కనిపించాలి

చిత్తూరు బోధన ఆస్పత్రి తనిఖీ అనంతరం ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ బోధనాస్పత్రి వైద్యులు, అపోలో యాజమాన్యం సమన్వయంతో పనిచేసి రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రధానంగా చిన్నపాటి సమస్యలకు ఇతర ఆస్పత్రులకు రెఫర్ చేయడాన్ని తగ్గించి నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజల నుంచి వచ్చిన సూచనల మేరకు ఎమ్మెల్యేగా అయిన తర్వాత మొదట చిత్తూరు బోధన ఆసుపత్రిని తనిఖీ చేశామని తెలిపారు. జిల్లా కేంద్రం ఆస్పత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వైద్య సేవలను ఇంకా ఎలా మెరుగుపరచాలో ఆస్పత్రి వైద్యులు, అపోలో యజమాన్యంతో చర్చిస్తామన్నారు. నెల రోజుల్లో లోటుపాట్లలో మార్పు లేకుంటే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


వైద్యసేవల గురించి రోగిని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్

తిరుపతి జిల్లా కలెక్టర్ బదిలీ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జాయింట్ కలెక్టర్‌ను ఇంచార్జ్ కలెక్టర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలో రావడంతో రాష్ట్రవ్యాప్తంగా పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ బాధ్యతలు చేపట్టి రెండున్నర నెలలు అవుతుంది. ప్రస్తుతం ప్రవీణ్ కుమార్‌ను భూగర్భ గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బదిలీ చేశారు. తిరుపతి జిల్లాకు కొత్త కలెక్టర్ రెండుమూడు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది. తిరుపతి జిల్లా కలెక్టర్‌గా పలువురు ఐఏఎస్ అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన ఐఏఎస్ అధికారిని నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సమాచారం.



వర్షపు నీరు..వాహన చోదకులకు ఇక్కట్లు


బ్రిడ్జి పక్కనే మడుగులా మారిన వర్షపు నీరు

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: చిత్తూరు – తచ్చూరు హైవే రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా మండలంలోని వరత్తూరు పంచాయతీ పరిధిలో కాళేపల్లి – బోడపూరు మధ్యలో బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టారు. ఈ బ్రిడ్జికి ఇరువైపులా పాత తారు రోడ్డు కంటే కింది భాగంలో వుండడంతో వర్షపు నీరు మడుగులా నిలిచి బురద మయంగా మారింది. ఈ కారణంగా ఈ బ్రిడ్జి కింద రాకపోకలు సాగించడానికి ద్విచక్ర వాహనదారులు, కార్లు, ట్రాక్టర్లు, బస్సులు , ప్యాసింజర్ ఆటోలు ఇబ్బంది పడాల్సి వస్తోంది. నీళ్లు నిల్వ లేకుండా బయటకు పంపించాలని పలువురు వాహన చోదకులు కోరుతున్నారు.

సర్పంచ్ చొరవతో డ్రైనేజీలు ఏర్పాటు

ప్రజాశక్తి -గంగవరం: మండ లంలోని కీలపట్ల పంచాయతీ యానాది కాలనీలో సర్పంచ్ చంద్రశేఖర్ డ్రైనేజీలు ఏర్పా టు చేశారు. ఆ కాలనీని గతంలో పరిశీలించిన సర్పం చి ఆ కాలనీ పరిస్థితులను గుర్తించి వెంటనే ఏర్పాటు చేయించినట్లు తెలిపా రు. మండలంలోని కీలపట్ల పంచాయతీ యానాది కాలనీలో ఎంత వరకు డ్రైనేజీ లు కలవక పోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సర్పంచ్ దృష్టికి



రావడంతో యానాది కాలనీకి చేరుకున్న సర్పంచి ఆ కాలనీ పరిస్థితులను గుర్తించి వెంటనే ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. చిన్నపాటి వర్షానికి వీధులలో నీరు నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ముఖ్యంగా రాత్రి సమయంలో కాలనీ వాసులకు ఇబ్బంది కరంగా ఉందన్న సమాచారం తన దృష్టికి రాగానే డ్రైనేజీ పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

బలిజ సేన జీడి నెల్లూరు ఇన్‌ఛార్జిగా పి ఇందిరేష్

ప్రజాశక్తి - కార్వేటినగరం : బలిజ సేన గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పి ఇందిరేష్‌ను నియమిం చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించి నందుకు రాష్ట్ర బలిజసేన అధ్యక్షులు ఆర్కేట్ కృష్ణప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తాను బలిజ సేనకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇందిరేష్ నియామకం పట్ల డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన ఇన్‌ఛార్జి పోన్న యుగంధర్, రామిశెట్టి రాజశేఖర్, బిగల రమేష్, దయానిధి, పరందాం, తిరుపతి జిల్లా అధ్యక్షులు చెరుకుల నీలాద్రి, ప్రకాష్ పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యేను కలిసిన ముస్లిం నేత నియాజ్ అలీ

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌ను గంగాధర నెల్లూరు నియోజవర్గ ముస్లిం నేత ప్రధాన కార్యదర్శి నియాజ్ అలీ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిత్తూరులో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడుకు నియాజ్ అలీ అభినంద నలు తెలిపారు.


ఎమ్మెల్యేను కలిసిన ముస్లింనేత నియాజ్ అలీ

మహిళలకు సముచిత స్థానం: టిడిపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): టీడీపీలో మహి ళలకు సముచిత స్థానం లభిస్తుందని రాష్ట్ర హోం మినిస్టర్‌గా వంగలపూడి అనిత నియా మకమే నిదర్శనమని ఆ పార్టీ తిరుపతి మహిళా నాయకురాలు అనిత పేర్కొన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలపై అనుచిత ధోరణులు, వేధింపులు, హత్యలు జరిగాయని, వీటన్నింటిపై నమోదైన కేసులను తిరిగి తెరచి వాస్తవాలను వెలుగు లోనికి తెస్తూనే కారకులకు కఠిన శిక్షలు పడేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుం దన్నారు. దిశా చట్టాన్ని మహిళా చట్టంగా మార్పు చేయాలని హోం మంత్రి ఆకాంక్షిస్తున్నారన్నారు. నారి శక్తి బృందాలను ఏర్పా టు చేసి మహిళల భద్రతకు పెద్దపీట వేయడానికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు చేసిందన్నారు. హేమ, లతా, నీలిమ, సుజాత, రేవతి పాల్గొన్నారు.

పాకాల ఎస్ఐగా లోకేష్‌కుమార్

ప్రజాశక్తి-తిరుపతిడెస్క్: పాకాల అదనపు ఎస్ఐగా ఆర్.లోకేష్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన తిరుపతి విఆర్ నుంచి బదిలీ అయ్యారు. శాంతిభద్రతల దృష్ట్యా ఉన్నతాధికారులు పాకాలకు అదనపు ఎస్ఐని నియమించినట్లు ఎస్ఐ తెలిపారు.

రైతు బజార్‌లో చెత్త తొలగించండి

- మాజీ కౌన్సిలర్ శివకుమార్

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పాత బస్టాండ్ సమీపంలో ఉన్న రైతు బజార్ డంపింగ్ యార్డ్ లా తయారయిందని సంబ ంధిత అధికారులు వెంటనే చెత్తను తొలగి ంచేందుకు చర్యలు చేపట్టాలని మాజీ కౌన్సి లర్ శివకుమార్ కోరారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని రైతు బజార్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన మా ట్లాడుతూ అనేక సంవత్సరాలుగా దేవాదా య శాఖకు చెందిన స్థలంలో రైతు బజార్ ఉన్నదని అయితే కొత్త రైతు బజార్ ఏర్పాటు కావడంతో దుకాణాలు అక్కడికి మార్చడం జరిగిందని తెలిపారు. దీంతో పాత రైతు బజార్ చెత్తతో డంపింగ్ యార్డ్ లా తయారయిందని దేవాదాయశాఖ అధికారు లు వెంటనే చెత్తను తొలగించాలని కోరారు.

వైభవంగా సింహ వాహన సేవ

ప్రజాశక్తి-రామచంద్రాపురం: టీటీడీ అనుబంధ ఆలయం అప్పలాయగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం స్వామివారు సింహ వాహనంపై నరసింహస్వామి అలంకరణలో నాలుగు మాడవీధులలో ఊరేగారు. సాయంత్రం ముత్యము పందిరి వాహనంలో స్వామి విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఏఈఓ రమేష్, సూపర్డెంట్ శ్రీవాణి టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, అధికారులు పాల్గొన్నారు.

శారదమ్మకు నివాళి

ప్రజాశక్తి-తిరుపతిడెస్క్: పాకాల పట్టణానికి చె ందిన టీడీపీ నాయకులు జగదీష్ చౌదరి త ల్లి శారదమ్మ ఇటీవల మృతి చెందారు. కర్మక్రి యలు బుధవారం నిర్వహించారు. కర్మక్రియ ల్లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొ ని ఆమె చిత్రపటానికి నివాళు లర్పించారు.

విద్యా సామగ్రి వితరణ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని మండల పరిషత్ పాఠశాలల విద్యార్థులకు దాత డాక్టర్ బసంతి ఆధ్వర్యంలో బుధవారం విద్యా సామగ్రిని అందజేశారు. నోటు పుస్తకాలు, బలపాలు, పెన్నులు, పెన్సిల్‌లు, రబ్బర్ తదితర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో పురుషోత్తం రాజు, శ్రీహరి, పాఠశాల ఛైర్మన్ శాంతి, సుభాషిని, హెచ్‌ఎం భారతి, ఉపాధ్యాయులు కేశవులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-తిరుపతిడెస్క్: ఏర్పేడు మండలం లోని పెనుగడ్డం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జేఏసీ, ఎస్సీ-ఎస్టీ జిల్లా కన్వీనర్ జి.ఏకాంబరం ఆధ్వర్యంలో పాఠశాలను తనిఖీ చేశారు. టీచర్స్‌తో కలిసి పిల్లల చదువు, సదుపాయాలు గురించి అడిగి తెలుసు కున్నారు. తదుపరి బాత్రూమ్స్, ఆర్‌ఓ ప్లాంట్‌ను తనిఖీ చేసి ఆర్‌ఓ ప్లాంట్ పైన మాజీ సీఎం జగన్ ఫోటోను తొలగించారు.

సమస్యలు పరిష్కరించండి..

ఎమ్మెల్యేకు వీఆర్‌ఏల వినతి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: తమ సమస్యలు పరిష్కరించాలని గూడూరు నియోజకవర్గ పరిధిలోని వీఆర్‌ఏలు బుధవారం ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌కు విన్నవించారు. తమకు గత ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు రాలేదని వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తమకి ఇప్పటివరకు వేతనాలు చెల్లించలేదన్నారు. వేతనాలపై జీవించే తాము ఎంతో ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం ద్వారా తమకు వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

'సికిల్ సెల్ అనీమియా' పై అవగాహన

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ప్రపంచ సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై చిత్తూరు నగర పరిధిలోని సత్యనారాయణపురం అర్బన్ హెల్త్ సెంటర్ ఏరియాలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మూర్తి అధ్యక్షతన విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియాపై బుధవారం అవగాహన కల్పిం చారు. అనంతరం విద్యార్థులకు హెచ్‌బి రక్త పరీక్షలు చేశారు. జిల్లా ఇన్‌ఛార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ ఆదేశాలతో నేడు ప్రపంచ సికిల్ సెల్ అనీమియా డే సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. (ప్రై మినిస్టర్ జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్) కార్యక్రమం ద్వారా 2047 నాటికి పూర్తిగా సికిల్ సెల్ అనీమియా వ్యాధిని నిర్మూలించాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. సికిల్ సెల్ అనీమియా అంటే వారసత్వంగా వచ్చే రక్తంలో ఎర్ర రక్త కణాల రుగ్మత అని, ఇది తల్లిదండ్రుల నుంచి అనువంశికంగా సంక్రమిస్తుందన్నారు. అంటువ్యాధి మాత్రం కాదని, సాధారణంగా రక్తంలోఎర్ర రక్త కణాలు గుండ్రంగా ఉంటాయి.. సికిల్ సెల్ అనీమియా వ్యాధి గ్రస్తుల్లో ఎర్ర రక్తకణాలు కొంకి (అర్ధ చంద్రకారం) ఆకారంలో ఉంటాయి. కొంకి రక్త కణాల కారణంగా శరీరానికి రక్త సరఫరా సరిగా జరగక గుండె జబ్బులు, పక్షవాతాలు, మూత్ర పిండాలు వ్యాధికి గురవుతున్నారన్నారు. రక్త కణాల సంఖ్య తగ్గడం (రక్తహీనత), కళ్లు పసుపు రంగులోకి మారటం, తీవ్రమైన ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, తరచుగా వచ్చే అంటు వ్యాధులు, గర్భధారణ సమయంలో సమస్యలు, అవయవ వైఫల్యం వంటివి ఈ వ్యాధి లక్షణాలు అని పేర్కొన్నారు.

సికెల్ సెల్ నిర్ధారణ పరీక్ష: దగ్గర్లోని పిహెచ్‌సిలో ఒక చుక్క రక్త పరీక్షతో వెను వెంటనే నిర్ధారిస్తారని తెలిపారు. 0-40 సంవత్సరాల వయసులో ఉన్న గిరిజనులందరూ పరీక్షించుకోవాలని తెలిపారు.

సికిల్ సెల్ అనీమియా చికిత్స: రోగనిర్ధారణ అయిన వారికి హైడ్రాక్సీ యూరియా అనే మాత్రలతో పాటు పోలిక్ యాసిడ్ మాత్రలు ఇస్తారని తెలిపారు. అత్యవసరమైతే రక్తం ఎక్కించుకోవలసి వస్తుందని, రోగం స్థాయిని బట్టి ఎముక మజ్జ మారుస్తారని తెలిపారు. గిరిజనులు అందరూ అవగాహనతో 2047 నాటికి సమూలంగా సికెల్ సెల్ అనీమియా వ్యాధిని నిర్మూలిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాధ, యుపిహెచ్ సి డాక్టర్ శృతి, స్టాప్, డెమో జయరాముడు, హెచ్‌ఇ రాజేంద్రప్రసాద్, హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.


సికిల్ సెల్ అనీమియాపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

చిత్తూరు డెస్క్: సికిల్ సెల్ అనీమియా వ్యాధి లక్షణాలను గుర్తించాలని బంగారు పాళెం మండలం తుంబకుప్పం ప్రాథమిక వైద్యాధికారి లోహిత్ చెంగల్ రాయలు అన్నారు. బుధవారం బంగారుపాళెం మండలం కేంద్రంలోని గురుకుల పాఠశాలలో సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా లక్షణాలు గుర్తించి దీనికోసం తగిన పరీక్షలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య, సూపరువైజర్లు రమాదేవి, రేవతి, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది మానస, ముత్తు, లక్ష్మి, ఆశా కార్యకర్తలు భువనేశ్వరి, పుణ్యవతి పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: సికిల్ సెల్ అనీమియా వ్యాధి నిర్మూలనపై డాక్టర్ విజయ్ చందర్ డాక్టర్ శాలిని అవగాహన కల్పిస్తూ ఈ వ్యాధి లక్షణాలు వివరించారు. తగిన సమయంలో డాక్టర్ సలహాలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్, సారామతి , లక్ష్మి , జిలాని ఆశా కారకర్తలు పాల్గొన్నారు.


బంగారుపాళెంలో


బైరెడ్డిపల్లిలో

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినం


కేక్ కట్ చేస్తున్న నగరి కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: నగరి కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు కోసం అహర్నిశలు సైనికుల్లా కష్టపడుతున్న రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరిచే కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ బాబు, పీసీసీ సభ్యులు నటరాజ మొదలియార్, డీసీసీ జనరల్ సెక్రెటరీ దేసయ్య, చిరంజీవి రెడ్డి, రూరల్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు, నగరి మండల అధ్యక్షులు కుమార్, నిండ్ర మండల అధ్యక్షులు గిరి, స్టేట్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లోహిత రాజు, కార్తీక్, సుబ్రహ్మణ్యం రెడ్డి, గుణ, పరంధామన్ ,సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వికోట : వికోటలో కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను అభిమానులు, కాంగ్రెస్ నేతలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఇనయతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధనుంజయ గౌడ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగరాజు, యువ నాయకులు వశింషేక్, సుమిత్రమ్మ, శంకర్, నయాజ్, ఆసీఫ్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


వికోటలో

పుస్తక పఠనంతోనే పురోగతి సాధ్యం: ప్రకాష్ బాబు

ప్రజాశక్తి-క్యాంపస్: విద్యార్థులకు పుస్తక పఠనంతోనే పురోగతి సాధ్యమని ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు పేర్కొన్నారు. ఎస్వీ జూనియర్ కళాశాలలో జాతీయ పఠన దినోత్సవాన్ని బుధవారం కాలేజీ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదవడం, జ్ఞానోదయం పొందడం వ్యక్తిగత, సామాజిక పరివర్తనకు పునాదని, పుస్తక పఠనం ద్వారానే విద్యార్థులకు పురోగతి సాధ్యమని, ప్రస్తుత సాంకేతిక విప్లవంలో పిల్లలకు పుస్తక పఠనంపై ప్రేమ కలిగేటట్లు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఒక మంచి పుస్తకానికి జీవిత గమనాన్నిమార్చే శక్తి వున్నదని, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందని, సృజనాత్మకతను ప్రేరేపిస్తుందని, పుస్తక పఠనం మానసిక సంస్కారాన్ని కలిగిస్తుందని, విషయ పదజాలాన్ని నిర్మిస్తుందని, ఒత్తిడిని తగ్గిస్తుందని, విజ్ఞాన విస్తరణకు తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ వెంకటరమణమ్మ, పిజి.లావణ్య, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దాడి చేశారని ఫిర్యాదు

ప్రజాశక్తి-సత్యవేడు: తనపై దాడి చేశారని బాధితుడు ఎస్.ఆర్పుద రాజ్ పోలీసులను ఆశ్రయించారు. బుధవారం సత్యవేడు పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. మదనంబేడు వీఎస్ఎస్ కమిటీ అధ్యక్షులుగా ఉన్న తనను వైసీపీ ఉపసర్పంచ్ భర్త హరిబాబు వీఎస్ఎస్ స్థలాన్ని కబ్జా చేస్తుండగా అడ్డుకోబోతే దాడి చేశారని పోలీసుల వద్ద ఆర్పుదరాజ్ మొరపెట్టుకున్నారు. ఆ మేరకు న్యాయం చేయాలని కోరారు.

నెలబల్లిలో హుస్సేనమ్మ గంధ మహోత్సవం

ప్రజాశక్తి-దొరవారిసత్రం: మండల పరిధిలోని నెలబల్లిలో శ్రీ హుస్సేనమ్మ 54వ గంధ మహోత్సవం గురువారం నుంచి మూడు రోజులపాటు జరుగుతుందని దర్గా కమిటీ సభ్యులు ముత్యాలయ్య, జాన్, రమేష్, రాజేంద్రప్రసాద్, ముని రాజా, ముని రామయ్య, జకరయ్య, వేణు చంద్ర తెలిపారు. భక్తులెల్లరు తమ కోరిన కోర్కెలు తీర్చుకునేందుకు గంధ మహోత్సవంలో పాల్గొనాలని కోరారు. 21న రాత్రి ఆర్కెస్ట్రా కార్యక్రమంలో పాట కచేరి నిర్వహిస్తారు. అదేవిధంగా 23న జబర్దస్త్ టీం సభ్యుల ద్వారా ఎన్నో రకాల హాస్యాస్పద కార్యక్రమాలు నిర్వహిస్తారని వివరించారు.

తిరుపతిలో ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు: ఎస్పీ

- ఎస్పీ హర్షవర్ధన్ రాజు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చేయడమే ట్రాఫిక్ పోలీ సుల ప్రధాన కర్తవ్యం అని ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. స్థానిక పోలీస్ పేరెడ్ మైదానంలో ట్రాఫిక్ పోలీసులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం నగరంలో అమలవుతున్న ట్రాఫిక్ ప్రణాళి కను సమీక్షించి, తగిన సూచనలు చేస్తూ నూతన ప్రణాళికను దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ తను విధులు నిర్వర్తిస్తున్న పాయింట్ గురించి, పరిసర ప్రాంతాల గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే ట్రాఫిక్‌ను సమర్థవంతంగా క్రమబద్ధీకరణ చేయవచ్చును అని తెలిపారు. నగరాన్ని 6 సెక్టార్లుగా విభజించి, 12 వైట్ కోల్ట్స్ వాహనాల ద్వారా తిరుగుతూ, రోడ్లపై వాహనాలను విచ్చల విడిగా పార్కింగ్ చేయనీయకుండా చర్యలు తీసుకుం టూ, ఆ సెక్టార్లలోని ట్రాఫిక్ సిబ్బందిని సమన్వయపర చుకుంటూ, ట్రాఫిక్ జామ్ జరగకుండా సమర్థవంతం గా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ ఐలాండ్స్, ముఖ్యమైన కూడళ్ళు, వన్ వే రోడ్ల దగ్గర నియమించబడిన సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించి, అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు త్రి బుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు వంటి ఎన్ఫోర్స్మెంట్ విధులను గట్టిగా నిర్వర్తించాలని ఆదేశించారు. అదే సమయంలో వాహనదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, ఎట్టి పరిస్థితులలో కూడా అసభ్య పదజాలాన్ని ఉపయోగించి దూషించరాదని సూచించారు. ఎండైనా, వానైనా లెక్కచేయకుండా విధి నిర్వహణలో నిమగ్నమై ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చిత్తశుద్ధితో పనిచేసిన వారిని ప్రశం సిస్తూ వారి పేర్లను రివార్డులకు పంపించాలని ట్రాఫిక్ డిఎస్పీని ఆదేశించారు. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాలలో కూడా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేసేందుకు అదనంగా అవసరమైన 20మంది హోంగార్డులను, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు ఎస్పీ నియమించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు, కులశేఖర్, డిఎస్పీలు వెంకటాద్రి, రమణ కుమార్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.




మండల అధికారులకు వినతిపత్రం అందిస్తున్న జనసేన నాయకులు

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయండి

అధికారులకు జనసేన నాయకుల వినతి

ప్రజాశక్తి - రామకుప్పం: ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జనసేన మండల అధ్యక్షుడు హరీష్, ఇతర సభ్యులు ఎంపీడీవో ఈశ్వరయ్య, తహశీల్దార్ శ్రీధర్ కు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, గ్రామీణ రక్షిత మంచినీటి పథకం, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను విరివిగా అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి పేదవారికి ఈ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, పవన్, గంగాధర్ ,భాస్కర్, సురేష్, ఈశ్వర్, గజేంద్ర, హరీష్, మునెప్ప, మహేష్, సుభాన్ పాల్గొన్నారు.

వేలం పాటలో రూ.5.86 వేల ఆదాయం

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలో వారపు సంత , ప్రైవేటు బస్టాండు నిర్వహణ కోసం బుధవారం నిర్వహించిన వేలం పాటలలో 5.86 లక్షల ఆదాయం లభించినట్లు పంచాయతీ కార్యదర్శి జయశంకర్ తెలిపారు. వారపు సంతకు 5లక్షలా 15వేలు, ప్రైవేటు బస్టాండ్‌కు 71వేల500 రూపాయల ఆదాయం లభించిందని తెలిపారు.

అయినంబాకం జాతరలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: నగరి రూరల్ మండలంలోని అయినంబాకంలో బుధవారం నిర్వహించిన జాతరలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకి జాతర కమిటీ సభ్యులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించి అమ్మవారి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: మండల పరిధిలోని ఈడిగపల్లిలో వెలసిన నడివీధి గంగమ్మ జాతర బుధవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా వేకువ జామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. మంగళవారం రాత్రి అమ్మవారి ఉత్సవ మూర్తిని ప్రత్యేక వాహనంపై ప్రతిష్టించి ప్రత్యేక వాయిద్యాల నడుమ, బాణాసంచా పేల్చి గ్రామ వీధుల్లో ఊరేగించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. యువత, చిన్నారులు ప్రత్యేక వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం నడివీధిలో కొలువు దీరిన అమ్మవారికి పిండి దీపాలతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

చిత్తూరు డెస్క్: బంగారుపాళెం మండలం తగ్గు వారి పల్లి పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో నడివీధి గంగమ్మ కు ఘనంగా ఊజలు నిర్వహించారు. సుందరంగా అలంకరించారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు సాయంత్రం జలప్రవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చంద్రశేఖర్, శ్రీనివాసులు, దేవరాజులు, శంకరన్, వెంకటప్ప, యువత, మధు, సుధా, పరంధామ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పులివర్తి నానికి సన్మానం

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్ : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని బంగా రు పాళ్యం మండ లం కీరవంద గ్రామానికి చెందిన టిడిపి నాయ కులు బుధవారం కలిసి దుశ్శాలువతో సన్మా నించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పార్టీ అధికారం కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ శ్రీనివాసులు, గ్రామస్తులు, బాబు, కిషోర్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే పులివర్తి నానిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

పులివర్తి నాని మానవత్వం

- రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌ను రక్షించిన ఎమ్మెల్యే, సిబ్బంది

ప్రజాశక్తి-రామచంద్రపురం (చంద్రగిరి): చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మానవ త్వాన్ని చాటుకున్నారు. పాకాల నుంచి తిరు పతికి వస్తున్న ఎమ్మెల్యే నాని ఆయన ముం దు వెళుతున్న టమోటా లోడ్ వాహనం మామండూరు సమీపంలో అదుపుతప్పి ప్రమాదానికి గురై బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ కిరణ్ కుమార్ వాహ నంలో చిక్కుకున్నాడు. ఎమ్మెల్యే పులివర్తి నాని వెంటనే తన వాహనాన్ని ఆపి సిబ్బంది సహకారంతో కిరణ్‌కుమార్‌ను బయటకు తీసుకువచ్చారు. గాయాలైన కిరణ్‌ను తన వాహనంలో ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నం చేశారు. ఇంతలో హైవే పెట్రో లింగ్ వాహనం రావడంతో కిరణ్‌ను హాస్పి టల్‌కు తరలించారు. మెరుగైన వైద్యం అంది ంచాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు. జాతీయ రహదారిపై అత్యంత జాగ్రత్తగా ప్రయాణించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ప్రయాణికులకు ఆయన సూచించారు. వాహనదారులు భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు.

'పరిశోధకులు సోషల్ సైన్స్ విభాగంలో జర్నల్‌ని గుర్తించాలి'

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీ యూనివర్సిటీ పాపులేషన్ స్టడీస్, సోషల్ వర్క్ విభాగాలు, లైబ్రరీ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఎస్వీ యూనివర్సిటీ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో యూజీసీకి జర్నల్, య్నుజిసి కేర్ జర్నల్స్ ఇన్ హ్యూమానిస్ అండ్ సోషల్ సైన్సెస్ " హ్యూమానిటీ అండ్ సోషల్ సైన్సెస్‌లో ఉన్న జర్నల్స్, ఆ జర్నల్స్ లో పరిశోధనా పత్రాలను ఎలా ముద్రించుకోవాలి" అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపల్ ఆచార్య జి.పద్మనాభం మాట్లాడుతూ యుజిసి కేర్ జర్నల్స్‌లో ముద్రించిన ప్రచురణలు అకడమిక్ పరంగా అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ వర్క్‌షాప్ నిర్వాహకులు ఆచార్య టి.చంద్రశేఖరయ్య, ఆచార్య డి.సాయి సుజాత గార్లు వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశం, ఆవశ్యకతను గురించి వివరించారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: పట్టణంలోని నెత్తం ప్రజల దాహార్తిని తీర్చడం కోసం పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు సాకారంతో రూ.1.50లక్షల వ్యయంతో పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. గ్రామస్థులు కుప్పారెడ్డి, శ్రీనివాసులు, బలరామయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే ఉపేక్షించం

- రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే ఉపేక్షించేది లేదని గూడూరు రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, వాహనాలు నడిపిన, ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగేలా నడపడం ప్రజలకు అసౌకర్యం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం గూడూరు రూరల్ పరిధిలోని పంబ లేరు బ్రిడ్జి సమీపంలో ఉన్న వైన్ షాప్ పరిసరాలను స్థానికుల సాయంతో శుభ్రం చేయించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

రేణిగుంట: పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించడం, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ మల్లికార్జున తెలిపారు. బుధవారం పట్టణంలోని పలు చోట్ల ఆకస్మిక తనిఖీ చేపట్టారు. వైన్ షాపు పరిసరాలను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐ అరుణ్‌కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.